క్లుప్తంగా

అయూబ్‌ఖాన్‌కు అవార్డు



అవార్డు అందజేస్తున్న ఉమ్మర్‌ఫరూక్‌ఖాన్

పుంగనూరు: పట్టణానికి చెందిన ప్రధానమంత్రి జనకళ్యాణకారి యోజన రాష్ట్ర అధ్యక్షుడు పి.అయూబ్‌ఖాన్‌కు నేషనల్ ఇంటిగ్రేషన్ అవార్డును గురువారం పెనుగొండలో అందజేశారు. పెనుగొండలోని పెద్దదర్గాలో సయ్యద్‌షాబాబా ఫకృద్దీన్ 750వ వార్షికోత్సవం నిర్వహించారు. టిప్పుసుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షుడు ఉమ్మర్‌ఫరూఖ్‌ఖాన్, చాంద్‌బాషా ఆధ్వర్యంలో అయూబ్‌ఖాన్‌కు అవార్డును అందజేశారు. వివిధ రంగాల్లో చేసిన సేవలకు గుర్తుగా ఈ అవార్డు ఆయన్ను వరించింది.

సీహెచ్‌సీ ఆకస్మిక తనిఖీ



సదుం: స్థానిక సీహెచ్‌సీని డీఎంహెచ్‌ఓ ప్రకాశం గురువారం తనిఖీ చేశారు. మండలంలో 27 టైఫాయిడ్ కేసులు రావడంతో వైద్యులకు పలు సూచనలు చేశారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడారు. అనంతరం నడిగడ్డలో 104 వాహనం ద్వారా అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు శ్రీధర్, చరణ్, ఎపిడమాలజిస్ట్ ఆఫీసరు శ్రీవాణి, హెల్త్ సూపర్‌వైజర్లు ఉదయ భాస్కర్, నీలకంఠ పాల్గొన్నారు.

గ్రాస్ కట్టర్స్ పంపిణీ



రామకుప్పం: మండల కేంద్రంలోని పశువైద్యశాల ఆవరణలో గురువారం ఎంపీపీ సుబ్రమణ్యం, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు మురళీకృష్ణ చేతుల మీదుగా రైతులకు రాయితీపై గడ్డి కత్తిరించు యంత్రాల (గ్రాస్ కట్టర్స్)ను పంపిణీ చేశారు. పశుసంవర్ధకశాఖ ద్వారా మండలంలోని పాడిరైతులకు 40% రాయితీపై 2 హెచ్‌పీ 3 బేడ్లు సామర్థ్యం గల గడ్డి కత్తిరించు యంత్రాలను పంపిణీ చేసినట్లు పశువైద్యాధికారి రవిశంకర్ తెలిపారు. మొత్తం 11 గడ్డి కత్తిరించే యంత్రాలను రైతులకు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చంద్రశేఖర్, వైఎస్సార్ సీపీ నేతలు చంద్రమోహన్‌రెడ్డి, జమీను ప్రసాద్, శంకర్, గంగయ్య, రమణ, యశ్వంత్ రెడ్డి పాల్గొన్నారు.

బాబుకు ఓటమి భయం

పలమనేరు: కుప్పంలో ఖచ్చితంగా ఓడిపోతాననే భయం చంద్రబాబుకు పట్టుకుందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి బైరెడ్డిపల్లి క్రిష్ణమూర్తి తెలిపారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడుతూ జిల్లాలో విజయా డెయిరీని మూతవేయించింది హెరిటేజ్ కోసం కాదా అని ప్రశ్నించారు. ఎప్పటినుంచో ఉన్న శివశక్తి డెయిరీపై ఇప్పుడు బురదజల్లే ప్రయత్నాలు చేయడం మంచిది కాదన్నారు. మొన్నటి స్థానిక సంస్థలు, మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీ ఓడిపోవడంతోనే కుప్పంపై ఇప్పుడు ప్రేమ చూపుతున్నారని విమర్శించారు. ఈ విషయం కుప్పం ప్రజలకు సైతం అర్థమైందన్నారు. చంద్రబాబు ఎన్ని కుటిల రాజకీయాలు చేసినా వచ్చే ఎన్నికల్లో ఘోర ఓటమి తప్పదన్నారు.

షాదీ మహల్లకు రూ.1.5 కోట్లు

రొంపిచెర్ల: మండలంలో మూడు షాదీ మహల్ల నిర్మాణానికి ప్రభుత్వం రూ.1.5 కోట్ల నిధులను మంజూరు చేసినట్లు జెడ్పీటీసీ రెడ్డీశ్వర్‌రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి పీఏ మునితుకారం తెలిపారు. వారు గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ షాదీమహల్ నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని ముస్లిం సోదరులు రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. దీంతో మంత్రి బండకిందపల్లె, మల్లెల కస్బా, రొంపిచెర్లలో షాదీ మహళ్ల నిర్మాణానికి గతంలో రూ.75 లక్షలు మంజూరు చేయగా, మరో విడత రూ.50 లక్షల నిధులను మంజూరు చేయించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీడీవో రాజేంద్ర, తహసీల్దార్ ముషారావలి, సర్పంచ్‌లు ఇబ్రహీంఖాన్, నాగిరెడ్డి, అన్సర్‌బాషా, వైఎస్సార్‌సీపీ నాయకులు కమలాకర్ రెడ్డి, సూర్య నారాయణ రెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ కార్యకర్త కుటుంబానికి పరామర్శ

పెద్దపంజాణి: మండలంలోని గోనుమాకులపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త నాగరాజ తల్లి పాపులమ్మ(80) బుధవారం వృద్ధాప్య సమస్యలతో మరణించారు. విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి, విజయ భాస్కర్ రెడ్డి, ఎంపీపీ రెడ్డెప్ప గురువారం గోనుమాకులపల్లికి చేరుకున్నారు. పాపులమ్మ పార్థివదేహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యకర్త నాగరాజ కుటుంబాన్ని పరామర్శించి, ఓదార్చారు.



పల్లెపల్లెనా ఆత్మీయ స్వాగతం





పెద్దఉప్పరపల్లెలో సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ప్రజల సమస్యలు ఆలకిస్తున్న మంత్రి

సోమల (పుంగనూరు): మండలంలో రెండో రోజు గురువారం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పర్యటించారు. అన్నెమ్మగారిపల్లె, పేటూరు, పెద్ద ఉప్పరపల్లె, ఆవులపల్లె పంచాయతీల పరిధిలోని 48 గ్రామాల్లో ఆయన పర్యటించారు. గ్రామ గ్రామాన ఆయనకు ఘనస్వాగతం లభించింది. మహిళలు కర్పూర హారతులతో స్వాగతం పలికారు. గ్రామస్తులతో ఆయన ఆప్యాయంగా ముచ్చటించారు. అన్నెమ్మగారిపల్లెలో ఆర్వో ప్లాంటు, వెల్‌నెస్ సెంటరు, పెద్ద ఉప్పరపల్లెలో ఆర్‌వో ప్లాంటు, సచివాలయ భవనం, ఆవులపల్లెలో ఆర్‌వో ప్లాంటు, సోమల ఎస్సీకాలనీలో అంగన్‌వాడీ భవనం ఆయన ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ, అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నట్టు చెప్పారు. పెంచిన పింఛన్లు పేదలకు మరింత ఉపయోగపడతాయని చెప్పారు. ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. ఈ సందర్భంగా స్థానికులు ఆయన దృష్టికి సమస్యలు తీసుకురాగా, పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డితోపాటుఎంపీపీ ఈశ్వరయ్య, నాయకులు అమాస మోహన్, నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీలు ప్రభాకర, సయ్యద్, సర్పంచ్‌లు వనజమ్మ, విమల, భారతి, కోదండరాజు, ఎంపీటీసీ సభ్యులు సర్వేశ్వరమ్మ, రజియా, అపరంజిత, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

నేటి పర్యటన: మండలంలోని ఇరికిపెంట, సోమల, కందూరు, తమ్మినాయనపల్లె పంచాయతీల పరిధిలోని 37 గ్రామాల్లో మంత్రి పర్యటించనున్నారు. అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారు.

ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి మీకుందా?





మీడియాతో మాట్లాడుతున్న ఏఎంసీ చైర్మన్ హేమంత్‌కుమార్ రెడ్డి, పెద్దపంజాణి ఎంపీపీ రెడ్డెప్ప తదితరులు

పలమనేరు: 'మాజీ మంత్రి అమర్‌నాథ రెడ్డి ఈ నియోజకవర్గానికి ఏం చేశారు, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఏమి అభివృద్ధి జరిగిందనే విషయంపై వాళ్లు మాట్లాడుకుంటుంటే ఇక్కడి చోటానాయకులకు బాధేంటని పలమనేరు వైఎస్సార్‌సీపీ నాయకులు ఘాటుగా ప్రశ్నించారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏఎంసీ చైర్మన్ హేమంత్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు గురువారం మీడియాతో మాట్లాడారు. నియోజకవర్గంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు సవ్యంగా సాగుతున్నందున టీడీపీ నాయకులకు నిద్ర పట్టడం లేదన్నారు. మాజీ మంత్రి ఎన్నికల్లో లబ్ధికోసం ఉత్తుత్తి శంకుస్థాపనలు చేసి జనాన్ని ఏమార్చిన మాట నిజం కాదా అన్నారు. టీడీపీ పాలనలో అభివృద్ధికి, ప్రస్తుత అభివృద్ధికీ తేడా ఏంటో ప్రజలకు తెలుసని చెప్పారు. మాజీ పట్టణ కన్వీనర్ మండీ సుధా, కౌన్సిలర్లు శ్యామ్‌సుందర్‌రాజు, నాగరాజు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు రహీంఖాన్, షబ్బీర్, నరేష్, శ్యామ్, జావీద్, రవి, ముజ్జు,కోదండరామయ్య, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దపంజాణి: ఎమ్మెల్యే వెంకటేగౌడను విమర్శిస్తే సహించేది లేదని వైఎస్సార్‌సీపీ నాయకులు హెచ్చరించారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీపీ రెడ్డెప్ప, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బాగా రెడ్డి పార్టీ నాయకులతో కలసి విలేకరుల సమావేశం నిర్వహించారు. వీరప్పల్లి పంచాయతీలో అసలు అభివృద్ధి జరగలేదని టీడీపీ నాయకులు ఆరోపించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గడిచిన మూడేళ్లలో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఎమ్మెల్యే వెంకటేగౌడ చొరవతో వీరప్పల్లి పంచాయతీలో సంక్షేమం కోసం రూ.7 కోట్లు, అభివృద్ధి కోసం 1.22 కోట్ల రూపాయలు వెచ్చించినట్లు గణాంకాలతో వివరించారు. రూ.60 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం, ఆర్‌బీకేలు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని గుర్తుచేశారు. ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి తమ్మిరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ ఎర్రబల్లి శ్రీనివాసులు, సర్పంచ్‌లు రమేష్ బాబు, రవికుమార్, ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

జగనన్న పాలనలోనే కుప్పం అభివృద్ధి



సంక్షేమ బావుటా బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్సీ భరత్



ప్రభుత్వ పథకాల బుక్‌లెట్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు

- గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్సీ భరత్

రామకుప్పం: జగనన్న పాలనలోనే వేగవంతంగా కుప్పం అభివృద్ధి చెందుతోందని చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ అన్నారు. మండలంలోని గొరివిమాకులపల్లి పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో గురువారం ఆయన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన గ్రామాల్లో ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. సంక్షేమ పథకాల ద్వారా పొందిన లబ్ధిని సంక్షేమ బావుటా బుక్‌లెట్ అందజేసి వివరించారు. దేశంలోనే సంక్షేమ పథకాలు అమలుచేస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి కుప్పం అభివృద్ధికి జగనన్న ప్రత్యేక చొరవ తీసుకున్నారన్నారు. వైఎస్సార్ సీపీ పాలనలో కుప్పం అభివృద్ధి వేగవంతంగా సాగుతోందని గుర్తుచేశారు. దేశినాయనపల్లిలో అంగన్‌వాడీ భవనాన్ని వినియోగంలోకి తీసుకురావాలని గ్రామస్తులు ఎమ్మెల్సీకి తెలిపారు. నూతన ఇంటి నిర్మాణాలకు అనుమతులు కావాలని చెప్పారు. స్పందించిన ఎమ్మెల్సీ నూతన ఇంటి నిర్మాణాలకు అనుమతులు ఇవ్వాలని హౌసింగ్ అధికారులను ఆదేశించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో గ్రామాల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ విజలాపురం బాబు రెడ్డి, ఎంపీపీ సుబ్రమణ్యం, జెడ్పీటీసీ నితిన్ రెడ్డి, పార్టీ కో కన్వీనర్ చంద్రారెడ్డి, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు మురళీకృష్ణ, సర్పంచ్ వాణి, ఎంపీటీసీ సభ్యురాలు సుబ్బమ్మ, సింగిల్‌విండో అధ్యక్షుడు వేణుగోపాల్‌గౌడు, ఏఎంసీ డైరెక్టర్ హేమాచలపతి, అశోక్, నారాయణ రెడ్డి, ప్రచార కార్యదర్శి కేశవ రెడ్డి, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రాధాకృష్ణ పాల్గొన్నారు.

కులమతాలకు తావివ్వం

వి.కోట: కులాలు, మతాలు, పార్టీలకు అతీతంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సంక్షేమాన్ని అందిస్తోందని పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు అన్నారు. వారు గురువారం మండల కేంద్రంలోని కరీం కాంప్లెక్స్ వద్ద గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రారంభించారు. గాంధీ రోడ్, భారత్‌నగర్, సాయిగార్డెన్ కాలనీ ల్లో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 430 గడపలకు వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించారు. వారు ప్రజలతో మమేకమయ్యారు. పింఛన్లు సమయానికి అందుతున్నాయా? మౌలిక వసతులు కల్పిస్తున్నారా? అని ప్రజలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. గడప గడపకూ సంక్షేమాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు. గత ప్రభుత్వంలో ఏ ప్రభుత్వ పథకం కావాలన్నా టీడీపీ నాయకుల చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగేవాళ్లని, ప్రస్తుతం అలాంటి దుస్థితి లేదని గుర్తుచేశారు. అర్హతే ప్రామాణికంగా జగనన్న సంక్షేమ పథకాలను ఇళ్ల వద్దకే అందిస్తున్నట్లు చెప్పారు. జగనన్న ప్రభుత్వంలో దళారీ వ్యవస్థ పోయి అధికారులే అర్హుల చుట్టూ తిరుగుతూ పథకాలు అందిస్తున్నారని తెలిపారు.

పక్షవాత బాధితుడికి పరామర్శ

పట్టణంలోని బారత్‌నగర్‌కు చెందిన మహబూబ్‌బాషా కొన్నేళ్లుగా పక్షవాతంతో బాధపడుతున్నాడు. అయితే ఆయన లేవలేని స్థితిలో ఉన్నాడు. విషయం తెలుసుకున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆయనకు రూ.3 వేల నుంచి రూ. 5వేల వరకు పింఛన్ పెంచేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీపీ యువరాజు, వైఎస్ ఎంపీపీలు డాక్టర్ తమీమ్, లక్ష్మణ్‌రెడ్డి, సర్పంచ్ పిఎస్ లక్ష్మి, ఉప సర్పంచ్ అక్మల్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పిఎస్ నాగరాజు, మండల కన్వీనర్ బాలగురునాథ్, సింగిల్ విండో చైర్మన్ ధవనం భక్త, గోపిరెడ్డి, నాయకులు అమరనాథ్, ఎంపీటీసీ లావణ్య హరికుమార్, సర్పంచులు, వార్డు సభ్యులు, మహిళా నాయకులు, పాల్గొన్నారు.

9 నుంచి మంత్రి పెద్దిరెడ్డి పర్యటన

సదుం: మండలంలో ఈనెల 9 నుంచి నాలుగు రోజుల పాటు మంత్రి పెద్దిరెడ్డి పర్యటించనున్నట్టు ఎంపీపీ ఎల్లప్ప, జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి తెలిపారు. 18 పంచాయతీల పరిధిలోని అన్ని గ్రా మాల్లో ఆయన పర్యటిస్తారని వారు చెప్పారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు చేసి, సమస్యలపై వినతులు స్వీకరిస్తారని తెలియజేశారు.

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

రామకుప్పం: మండలంలోని 89 పెద్దూరు పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్సీ భరత్ పాల్గొంటారని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ విజలాపురం బాబు రెడ్డి తెలిపారు. ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నేతలు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

నేడు సత్యనారాయణ వ్రతం

సదుం: మండలంలోని ఎర్రాతివారిపల్లె సమీపంలో పెద్దిరెడ్డి భాస్కర్‌రెడ్డి కాలనీలోని కన్నెమూల వినాయక స్వామి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా రమా సమేత వీర వెంకట సత్యనారాయణ స్వామి వ్రతం శుక్రవారం నిర్వహించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. ప్రత్యేక పూజల్లో భక్తులు పాల్గొనాలని కోరారు.

కాంట్రాక్టు విధానంలోనే భర్తీ చేయాలని వినతి

పలమనేరు: జిల్లాలోని వైద్య విధాన పరిషత్ ఆస్పత్రుల్లో ఖాళీగా ఉన్న రేడియోగ్రాఫర్స్, డార్క్‌రూమ్ అసిస్టెంట్ పోస్టులను కాంట్రాక్టు విధానంలోనే భర్తీ చేయాలని జిల్లాలోని కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం నాయకులు మనోహర్ గురువారం డిమాండ్ చేశారు. ఈమేరకు డీసీహెచ్‌ఎస్ బీసీ నాయక్‌కు వారు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నేతలు సుబ్రమణ్యం, రెడ్డి మనోహర్, అమరనాథ్, మోహన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా సమ్మేటివ్ పరీక్షలు



పలమనేరు: మండలంలోని అన్ని యాజమాన్య పాఠశాలల్లో ఈ నెల 7 వరకు జరిగే సమ్మేటివ్ అసెస్మెంట్ -1 పరీక్షలను పటిష్టంగా నిర్వహించాలని ఎంఈవో లీలారాణి సూచించారు. పట్టణంలో గంటావూరు పాఠశాలల్లో జరుగుతున్న పరీక్షలను గురువారం ఆమె పరిశీలించారు. పరీక్ష రాసిన పిల్లలతో కాసేపు ముచ్చటించారు. సంబంధించిన ప్రోగ్రెస్ రిపోర్టులను వెంటనే సిద్ధం చేయాలని ఆయా హెచ్‌ఎంలను ఆదేశించారు.

మంత్రిని విమర్శిస్తే సహించేదిలేదు



కల్లూరులో మాట్లాడుతున్న ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి, రెడ్డీశ్వరరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయికులు

పులిచెర్ల(కల్లూరు): మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబాన్ని విమర్శిస్తే సహించేది లేదని, తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు రెడ్డీశ్వరరెడ్డి తెలిపారు. కల్లూరులో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కుప్పంలో చంద్రబాబు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. ఆయన జిల్లాలోనే పెద్దాయనగా ప్రజల మన్ననలు పొందుతున్నట్లు గుర్తుచేశారు. ఈ సారి కుప్పంలో చంద్రబాబు ఓడిపోవడం ఖాయమన్నారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్‌ఎస్ రెడ్డి ప్రకాష్, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు నాగరాజ ప్రసాద్, సర్పంచ్‌లు షకూర్, కిష్టయ్య, ఆ పార్టీ నాయకులు సొకత్ అలీ, కిషోర్, చంద్రశేఖరరెడ్డి, గోవిందరెడ్డి, దామోదర్, సంతోష్, కోదండ, సదాశివరెడ్డి పాల్గొన్నారు.

స్పందన అర్జీలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప

బైరెడ్డిపల్లె : మండల స్థాయి అధికారులతోపాటు సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం మండల సర్వసభ్యసమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ స్పందన కార్యక్రమంలో తప్పనిసరిగా అధికారులు ఉండాలన్నారు. ప్రతి అర్జీ పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో వీధి దీపాలు, పారిశుధ్యం, తాగునీరు ప్రజలకు అందించేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. పాతపేట, కొత్తయిండ్లు గ్రామాల్లో జగనన్న కాలనీ ఏర్పాటు కోసం స్థల పరిశీలన చేయాలని రెవెన్యూ అధికారులను సూచించారు. లక్కనపల్లె సచివాలయ పరిధిలో నూతన భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని సర్పంచ్ క్రిష్టారెడ్డి కోరారు. జగనన్న కాలనీల్లో నిర్మిస్తున్న గృహాలకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని ఏఈ హేమచంద్రుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు ఆర్.కేశవులు, ఎంపీడీఓ రాజేంద్రబాలాజీ, తహసీల్దార్ కుమారస్వామి, వైస్ ఎంపీపీలు రూప, నారాయణ స్వామి, ఇతర శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీలో ఏపీ సరికొత్త రికార్డు



కల్లూరులో పింఛన్లు పంపిణీ చేస్తున్న జింకా వెంకటాచలపతి, పోకల అశోక్‌కుమార్

పుంగనూరు: భారతదేశంలోనే ఎక్కడాలేని విధంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అర్హులైన పేదలందరికీ వివిధ రకాల పింఛన్లను విరివిగా అందించి రికార్డు సృష్టించారని నియోజకవర్గ పరిశీలకులు జింకా వెంకటాచలపతి తెలిపారు. ఆయన గురువారం మున్సిపాలిటీలో చైర్మన్ అలీమ్‌బాషా, కమిషనర్ నరసింహప్రసాద్‌రెడ్డి, మంత్రి పీఏ చంద్రహాస్ ఆధ్వర్యంలో నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. జింకా వెంకటాచలపతి మాట్లాడుతూ మున్సిపాలిటీలో సుమారు 200 మందికి నూతనంగా పింఛన్లు మంజూరు చేసినట్లు చెప్పారు. గత ప్రభుత్వాలు ఒకరు చనిపోతే మరొకరికి అది కూడా రూ.750 మాత్రమే పింఛన్లుగా ఇచ్చేవారని గుర్తు చేశారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ అమ్ము, మున్సిపల్ వైస్ చైర్మన్లు లలిత, నాగేంద్ర, వైఎస్సార్ ఆర్టీసీ మజ్దూర్ అధ్యక్షుడు జయరామిరెడ్డి, కౌన్సిలర్లు, పెన్షన్‌దారులు పాల్గొన్నారు.

311 మందికి నూతన పింఛన్లు

మండల కార్యాలయంలో నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి గురువారం పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా నియోజకవర్గ పరిశీలకులు జింకా వెంకటాచలపతి, పీకెఎం ఉడా చైర్మన్ వెంకటరెడ్డి యాదవ్, ఏఎంసీ చైర్మన్ నాగరాజారెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి పీఏ చంద్రహాస్ అతిథులుగా హాజరయ్యారు. ఎంపీపీ మాట్లాడుతూ మండలంలోని 311 మందికి నూతన పెన్షన్లు మంజూరు చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఈశ్వరమ్మ, సరోజమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు ఎంపీడీవో రాజేశ్వరి, విజయభాస్కర్‌రెడ్డి, కొత్తపల్లె చెంగారెడ్డి, చంద్రారెడ్డి యాదవ్, రాజశేఖర్‌రెడ్డి, రమణ, సుబ్రమణ్యం, సురేంద్రరెడ్డి, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన మాటకు కట్టుబడి..

పులిచెర్ల(కల్లూరు): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటకు కట్టుబడి ఏటా పింఛన్లు పెంచుతూ వస్తున్నారని జింకా చలపతి, టీటీడీ బోర్డు సభ్యులు పోకల అశోక్‌కుమార్ తెలిపారు. కల్లూరు జిల్లాపరిషత్ బంగ్లాలో గురువారం వారిద్దరూ పెంచిన పింఛన్లను పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ అన్ని సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారుల ఖాతాలోకి జమ చేయడం మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఘనతే నన్నారు. ప్రధాని మోదీ సైతం ఈ విషయంలో మెచ్చుకున్నారని చెప్పారు. మండలంలో 6,653 మందికి రూ.1.76 కోట్లు నెలనెలా పింఛన్ ఇస్తున్నారని కొత్తగా 194 మందికి ఈ నెలలో పింఛన్ అందించినట్లు వివరించారు. ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి, రెడ్డీశ్వరరెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి పీఏ ముని తుకారాం, ఎంపీ మిథున్‌రెడ్డి పీఏ బాలకృష్ణరాజు, స్వఛ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టరు ఎస్‌ఎస్ రెడ్డి ప్రకాష్, ఎంపీటీసీలు పోకల చంద్ర, మంజుల, రెడ్డిఅహమ్మద్, సర్పంచ్‌లు షకూర్, రాణెమ్మ, రాయల్ మోహన్, విజయకుమార్, గోవిందరెడ్డి, చంద్రశేఖరరెడ్డి, ముర్వత్‌బాషా, చెంచురెడ్డి, దామోదర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

పెరిగిన పింఛన్ల పంపిణీ

శాంతిపురం: పింఛన్ల పంపిణీ వారోత్సవాల్లో భాగంగా గురువారం సి.బండపల్లి, 64 పెద్దూరు, రాళ్లబూదుగూరు, చెంగుబళ్ల పంచాయతీ కేంద్రాల్లో గ్రామ సభలు నిర్వహించారు. కొత్తగా మంజూరైన పింఛన్లు, రూ.2,750కు పెరిగిన పింఛన్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ వసుంధర, జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసులు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బుల్లెట్ దండపాణి, రాష్ట్ర కార్పొరేషన్ల డైరెక్టర్లు చెంగప్ప, కృష్ణమూర్తి, మండల కో-ఆప్షన్ సభ్యుడు నిసార్, నాయకులు కోదండరెడ్డి, మునిరత్నంగౌడు, రఘురామిరెడ్డి, ప్రసన్న, స్థానిక సర్పంచులు, కుమార్‌రాజా, రాధాకృష్ణ, లక్ష్మి, పూలకుంట భాస్కర్, ఎంపీటీసీ సభ్యులు యువరాజు, రమేష్, పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు



లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ భరత్

కుప్పంరూరల్: కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిస్తామని చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ అన్నారు. కుప్పం మండలం, వి.మిట్టపల్లెలో నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో గురువారం పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, జగనన్న పాలనలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హతే ప్రామాణికంగా అందిస్తున్నట్లు గుర్తుచేశారు. జగనన్న ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ కానుకను రూ.2,750 ఇచ్చి మాట నిలబెట్టుకున్నారని చెప్పారు. వృద్ధులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు పెంచిన పెన్షన్‌తో చాలా సంతోషంగా ఉన్నారన్నారు. టీడీపీ పాలనలో అధికార పార్టీ వారే పథకాలన్నీ కాజేసేవారని, జగనన్న పాలనలో నేరుగా ప్రజల బ్యాంకు ఖాతాల్లోకే నగదు చేరుతోందన్నారు. అడగకనే సంక్షేమ ఫలాలు ఇస్తున్న ముఖ్యమంత్రికి అందరూ తోడుగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ వనిత, నాయకులు మురుగేష్, షౌకత్ తదితరులు ఉన్నారు.